నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 06 నవంబర్ 2024 | www.navatelangana.com

మలేషియాలో డప్పు ప్రదర్శనకు అందెకు ఆహ్వానం



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలు పురస్కరించుకొని మలేషియాలోని తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో ఈ నెల 8, 9, 10వ తేదీలలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గుండెచప్పుడైన అందే భాస్కర్‌కు ఆహ్వానం అందింది. మలేషిలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అందె భాస్కర్ డప్పు ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇందుకుగాను ప్రధాన భూమిక అయిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల ఆరవ తేదీన మండలంలోని అందే గ్రామానికి చెందిన అందే భాస్కర్ అతని బృంద సభ్యులైన కంటి దిలీప్, అమరవరం సతీష్, పీరని రాజకుమార్‌లు బయలుదేరి వెళుతున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పుట్టి మంచి, చెడు కార్యక్రమాలకు వేసే డప్పు దరువుకు నేడు అంతర్జాతీయ కీర్తిని తీసుకొస్తున్న ముస్తాబ్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్‌ను మనమందరం అభినందించాల్సిందే. అతనికి మరిన్ని అవకాశాలు రావాలని, తెలంగాణ జానపద ప్రజా కళారూపాలు వర్ధిల్లాలని మనసారా దీవిద్దాం.

పోస్టుమార్టం మధ్యలో పవర్ కట్..!

మృతుడి బంధువుల ఆగ్రహం



నవతెలంగాణ-దుబ్బాక

ఓ యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం మొదలైన 5 నిమిషాలకే పవర్ కట్ అయ్యి పోస్టుమార్టం ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది..! ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం జరిగింది. లచ్చపేట వార్డుకు చెందిన ఆస నాగరాజు అనే యువకుడు మృతి చెందగా.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. మంగళవారం సాయంత్రం పోస్టుమార్టం మొదలుపెట్టగానే కరెంట్ పోయింది. సుమారు రెండున్నర గంటల పాటు పోస్టుమార్టం ప్రక్రియ కరెంటు లేక నిలిచిపోయిందని మృతుడి తరఫున బంధువులు విద్యుత్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కరెంట్ రావడంతో పోస్టుమార్టం ప్రక్రియ జరిగింది.

ప్రమాదాల నివారణకు...

కాటమయ్య రక్షణ కవచం

- తరచూ ప్రమాదాలకు గురవుతున్న వృత్తిదారులు
- సేఫ్టీ కిట్స్ వినియోగంపై గీత కార్మికులకు శిక్షణ
- తాటి వనాలకే పరిమితం... ఈత చెట్లకు పనిచేయవు
- సంగారెడ్డిలో 60 మంది వృత్తిదారులకు కిట్స్ పంపిణీ
- ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం:జగదీశ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎత్తైన భారీ తాటి వృక్షాలను ఎగబాకి కల్లు గీసేందుకు మోకుముస్తాదును వినియోగిస్తారు. కాళ్లకు గుత్తి, నడుము గీతకత్తి, పనిముట్లు, జబ్బలపై మోకుతాడుతో వృత్తిదారులు చెట్లు ఎక్కి కల్లుగీస్తారు. అయితే మోకు జారితే వృత్తిదారులు ఎత్తైన తాటి చెట్టు నుంచి కిందపడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. మోకు జారినా కింద పడిపోకుండా ఉండేందుకు సేఫ్టీ కిట్స్ ఉపయోగపడతాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 300లకు పైగా సొసైటీలుండగా 30 వేల వరకు గీత వృత్తిదారులున్నారు. కల్లుగీత వృత్తి ప్రమాదరమైంది కావడమే కాకుండా లిక్కర్ పాలసీ, బెల్ట్ షాపులొచ్చాక కల్లు విక్రయాలు పడిపోయాయి. ఇప్పటికీ వృత్తిపై ఆధార పడి జీవిస్తున్న వాళ్ల సంఖ్య తక్కువేమిలేదు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధార పడి జీవిస్తున్న పరిస్థితి ఉంది.

> కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం పేరిట సేఫ్టీ కిట్స్ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల రక్షణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కిట్స్‌ను వృత్తిదారులకు అందజేస్తుంది. ఎత్తైన తాటి వనాల్ని ఎక్కి కల్లుగీసే వృత్తిదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంగవైకల్యం ఏర్పడడం, ప్రాణాలు పోవడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వృత్తిదారులు ప్రమాద నివారణకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. తాటి చెట్టు ఎక్కిదిగే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడిన సందర్భంలో కాళ్లు చేతులు విరిగిపోవడం, నడుము విరిగి శాశ్వతంగా మంచం పట్టడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ప్రమాద సంఘటనలను నివారించడానికి సేఫ్టీ కిట్స్ దోహదపడతాయని అధికారులు చెబుతున్నారు.

ప్రమాదాల నివారణకు సేఫ్టీ కిట్స్

కల్లుగీత కార్మికుల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక 2024 ఫిబ్రవరిలో సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వృత్తిదారులకు కిట్స్ పంపిణీ చేశారు. ు తాటి చెట్టు ఎక్కిదిగే వేళ ప్రమాదాలకు గురవుతున్నారు. అలా జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం 'కాటమయ్య రక్షణ కవచం' పేరిట సేఫ్టీ కిట్స్‌ను అందజేస్తుంది. ఉమ్మడి జిల్లాలో గీత వృత్తి చేస్తున్న వాళ్లందరికీ ప్రభుత్వం కిట్స్ ఇవ్వనుంది. బీసీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రమంతటా సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేస్తున్నారు. వృత్తిదారులు మోతుముస్తాదుతో చెట్టు ఎక్కిదిగే వేళ ఏదైన ప్రమాద వశాత్తు జారితే అతను నేలపైన పడిపోకుండా కిట్స్ కాపాడుతుంది. వృత్తిదారుడు జారగానే కిట్స్ ఉన్నందున అతను చెట్టుకు వేలాడుతాడు. కింద పడిపోకుండా ఉండడం ద్వారా ప్రాణాప్రాయ పరిస్థితి ఉండదు. పైగా ఏలాంటి గాయాల పాలయ్యే ప్రమాదముండదు. ఇప్పటి వరకు వృత్తిదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలున్నాయి. గడిచిన పదేళ్ల కాలంలో ఎక్సైజ్ శాఖ లెక్కల ప్రకారం 5480 మంది కల్లుగీత కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. వీరిలో 2677 మందికి కాళ్లు చేతులు విరిగిపోగా 1974 మంది వెన్నుపూస భాగం నడుముకు బలమైన దెబ్బతగిలి శాశ్వతంగా మంచానికే పరిమితమయ్యారు. 775 మంది వృత్తిదారులు ప్రాణాలు కోల్పోయారు.

60 మందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ

సంగారెడ్డి జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న వాళ్లకు ప్రభుత్వం సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేయనుంది. బీసీ సంక్షేమ శాఖ ద్వారా వీటిని అందజేస్తారు. బేగంపేట, కందిగడ్డ, సుల్తాన్‌పూర్, చౌటకూర్ వంటి గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కల్లుగీస్తున్న వృత్తిదారులు అధికంగా ఉన్నారు. మెదక్, సిద్దిపేట జిల్లాలో కూడా పలు ప్రాంతాల్లో కల్లుగీత వృత్తిదారులు బలంగా ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 60 మంది వృత్తిదారులకు బుధవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులు మీదుగా సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయనున్నారు.







ప్రమాదాల నివారణకు భరోసా

: జగదీశ్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి

కల్లుగీసే వృత్తిదారులు చెట్టుపై నుంచి జారీ పడి ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్టీ కిట్స్ భరోసాగా నిలుస్తుంది. ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం పేరిట సేఫ్టీ కిట్స్‌ను అందజేస్తుంది. జిల్లాలో వృత్తిలో కొనసాగుతున్న వాళ్లకు కిట్స్ అందజేయబడతాయి. సేఫ్టీ కిట్స్‌ను ఎలా ఉపయోగించాలనే విషయాలపై నిపుణులతో శిక్షణ ఇప్పించాం. వృత్తిదారులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో వృత్తిదారులకు కిట్స్ అందజేస్తారు.



ప్రభుత్వం నిర్ణయం మంచింది

: రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

లక్షలాది కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలో పది వేల మంది వరకు సొసైటీల్లో సభ్యులుగా ఉన్నారు. తాటి చెట్లు ఎక్కిదిగే సమయంలో ప్రమాదాలు జరిగి వేలాది మంది అంగవైకల్యానికి గురయ్యారు. కొందరు మరణించడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. ప్రభుత్వం సేఫ్టీ కోసం కిట్స్‌ను పంపిణీ చేయడం మంచిన నిర్ణయం. వృత్తిదారులందరికీ కిట్స్ అందజేయాలి.

ఘనంగా రాజశేఖర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- జోగిపేట



జోగిపేట పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొసికే రాజశేఖర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు జరిపారు. కేక్ కట్ చేయించి పలువురికి తినిపించారు. అనంతరం 12వ వార్డు కౌన్సిలర్ నాగరాజు నివాసంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, రాజు, నందు, ఆనంద్, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



అంగన్వాడీ కేంద్రంలోనే గర్భిణీలకు భోజనాన్ని వడ్డించాలని.. అలా కాకుండా టిఫిన్ బాక్సుల్లో భోజనాన్ని ఇంటికి తీసుకెళ్లడం పట్ల అంగన్వాడీ టీచర్‌పై ఎంపీడీవో శశి ప్రభ, ఎంపీఓ మహమ్మద్ నజీర్ మండిపడ్డారు. మండల పరిధిలోని షాద్నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని వారు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో ఉన్న దానికంటే పిల్లల సంఖ్య తక్కువ ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పిల్లలను ఆయా అంగన్వాడీ కేంద్రానికి తీసుకురాకుండా ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. 35 మంది పిల్లలు ఉంటే 7 మంది మాత్రమే సెంటర్‌కు వచ్చారన్నారు. అలాగే 13 మంది బాలింతలు ఉన్నప్పటికీ వారికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందివ్వాలన్నారు. పిల్లలందరినీ సెంటర్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ సూపర్వైజర్లు పట్టించుకోవట్లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికూడా ఈ విషయాలపై మార్పు రాకపోతే కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. ఎల్ఆర్ఎస్ పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెమో ఇవ్వాల్సి వస్తుందని కార్యదర్శులను హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్




నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్‌రావుతో కలిసి మండల స్పెషల్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని తీసుకురాగానే.. తేమశాతం పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసే విధంగా చూసుకోవాలన్నారు. ఏమైనా అనువార్య కారణాలవల్ల ఇబ్బందులు కలిగినతే సంబంధిత మండల అధికారులకు సమాచారం అందించా లన్నారు. కాగా ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను మండల వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడిప్పుడే ధాన్యం ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నట్లు తెలియజేయడంతో.. మండలంలో ఉన్న అన్ని కొనుగోలు కేంద్రాలలో శరవేగంగా ధాన్యం కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సీఈవో లక్ష్మణ్ నాయక్, ఏఈఓలు తదితరులున్నారు.

పరిశ్రమ కాలుష్యంతో నల్లబడుతున్న పత్తి

నవతెలంగాణ-సదాశివపేట



ఎంఆర్ఎఫ్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో తన పత్తి పంట నల్లబడుతోందని మండల పరిధిలోని అంకెనపల్లి గ్రామానికి చెందిన అంజయ్య అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అంజయ్య తన పొలంతో పాటు కౌలుకు తీసుకున్న భూమిలో దాదాపు 15 ఎకరాల పత్తిని సాగు చేస్తున్నాడు. అయితే ఆ వ్యవసాయ భూమికి వెనుక భాగంలో ఉన్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల తన పంట మొత్తం దెబ్బతింటున్నదని బాధిత రైతు వాపోతున్నాడు. తెల్ల బంగారం లాంటి పత్తి నల్లగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయంపై పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలికి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నాడు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సత్వరమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాడు.

పాన్‌షాపులపై దాడులు

నవతెలంగాణ-కంది



ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాలతో సంగారెడ్డి రూరల్ ఎస్ఐ విశ్వజన్ సిబ్బందితో కలిసి ఐఐటి హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్‌షాప్‌లపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ప్రభుత్వం నిషేధించబడిన గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ లు అమ్ముతున్న నాలుగు పాన్‌షాప్‌లను గుర్తించి.. షాప్ యజమానులను అదుపులోకి తీసుకోన్నారు. జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై ఎస్-న్యాబ్ 8712656777, డయల్ 100 చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మరమ్మత్తుల నిమిత్తం పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నట్టు పట్టణ ఏఈ జగదీశ్వరరావు తెలిపారు. 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచివచ్చే 11 కె.వి టౌన్ ఫీడర్ మెయింటెనెన్స్, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, చెట్లు కొట్టి వేయటం వంటి మరమ్మతులు ఉన్నందున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 వరకు 33/11కేవి పటాన్ చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. జేపీ కాలనీ రోడ్ నం. 1, 2, 3, 4, 5,నాగులగడ్డ, ఎమ్.జీ. రోడ్, ముదిరాజ్ బస్తి, జిహెచ్ఎమ్‌సి కార్యాలయ పరిధి, శ్రీ సాయిరామ్ నగర్ కాలనీ, చైతన్య నగర్ కాలనీ, వేంకటేశ్వర థియేటర్ రోడ్, ఇండస్ట్రీ స్, అంబేద్కర్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. గమనించి ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



అధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే రక్తహీనతను అధికమించవచ్చని మంజీరా జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మంజీరా జూనియర్, డిగ్రీ కళాశాలలో మంగళవారం జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ ద్వారా రక్తంలో హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేశారు. రక్తదాన్ సేవా ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించాలన్నారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు, పండ్లు ఎక్కువగా తినాలని సూచించారు. బాలికలు శారీరకంగా దృఢంగా ఉండాలని, వారి ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందన్నారు. తమ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించిన జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులను కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు, పిఆర్సి బిల్లులను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



పెండింగ్ డీఏలు, పిఆర్సి బిల్లులను వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి అడివప్పలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సూచన మేరకు పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏ.ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.ఎ,పి.ఆర్.సి. పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని ఉపాధ్యాయులు 10 నెలలకు పైగా ఎదురు చూస్తూనే ఉన్నారన్నారు. దశాబ్దాల కాలంగా ఒకటవ తేదీన జీతాలు చెల్లింపు ఆనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్టుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదన్నారు. ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి ఐదు డి.ఎ.లు ఉపాధ్యాయులు ఉద్యోగుల వారి ఖాతాల నుండి రావలసిన బిల్లులు పేరుకు పోయాయన్నారు. అకౌంట్లో జమ కాకపోవడం వల్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు తమ అవసరాలకు సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారన్నారు. పిఆర్సి నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక చెల్లింపులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర బాధ్యులు నర్సింహ రెడ్డి, బస్వరాజ్, మామిడి సుధాకర్ రెడ్డి, జిల్లా బాధ్యులు గోపాల్, మల్లి కార్జున్, చంద్ర శేఖర్ తుకారాం, తుక్కప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి కుటుంబానికి కోటి రూపాయలివ్వాలి

నారాయణ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని కాజిపల్లి బొల్లారం శివారు ప్రాంతంలో గల నారాయణ కాలేజ్‌లో ఆత్మహత్య చేసుకున్న బాలబోయిన వైష్ణవి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని.. నారాయణ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐతోపాటు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎరోళ్ల మహేష్ మాట్లాడుతూ.. ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులు ఎంతో ఆశతో కళాశాలకు పంపిస్తే తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలే పరిస్థితి ఎందుకు వచ్చిందని మండిపడ్డారు. విద్యార్థిని మరణంపై అధికార యంత్రాంగం పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థినిలు చనిపోయే పరిస్థితి ఎందుకొస్తుందో లోతైన విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు, సంపత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన విషయంపై కలెక్టర్‌కు నివేదించినట్టు జిన్నారం తహసిల్దార్ బిక్షపతి తెలిపారు.

హనుమాన్ ఆలయ వార్షికోత్సవ కరపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట



మండల పరిధిలో గల మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పిన శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయ తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ.. ఈనెల 13(బుధవారం) నుంచి 15 వరకు.. శ్రీ హరి చందర్ పూర్వమఠం నుంచి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశాలతో శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

చెట్టుకు ఢీకొన్న ఆటో..స్కూల్ విద్యార్థులకు గాయాలు

నవతెలంగాణ-దుబ్బాక



చెట్టుకు ఆటో ఢీకొని అందులో ప్రయాణిస్తున్న స్కూల్ విద్యార్థులకు గాయాలైన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధి 12వ వార్డు శివార్లలో కొత్తపల్లి-దుబ్బాక ప్రధాన రహదారిపై మంగళవారం జరిగింది. 12 మంది విద్యార్థులకు గాయాలు కాగా, అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులను ఇదే గ్రామానికి చెందిన ధాత్రిక యాదగిరి తన సొంత ఆటోలో ప్రతిరోజు దుబ్బాకలోని గాయత్రి వివేకానంద విద్యాలయంకు తీసుకొస్తాడు. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం 8:30కు కమ్మర్ పల్లి నుండి దుబ్బాకకు వస్తున్న క్రమంలో ఓ ఇటుకల బట్టీ దగ్గరలో మూల మలుపు వద్ద గల చెట్టుకు ఆటో ఢీకొనడంతో ఎడమ పక్కపై పడి ఆగింది. ఈ ప్రమాదంలో విద్యార్థులు సాత్విక్, బాబు, యశ్వంత్, రోహిత్, తనుష్, రంజిత్, సుచరన్, జస్వంత్, సాయికిరణ్, యశ్వంత్‌లకు గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న వారు గమనించి వెంటనే ప్రైవేట్ వాహనాల్లో దుబ్బాకలోని ఓ ఆర్ఎంపీ వద్ద కొంతమంది విద్యార్థుల్ని, 100 పడకల ఆసుపత్రికి మరి కొంతమంది విద్యార్థులను తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మరో ఇద్దరు విద్యార్థులు బాబు, రోహిత్‌లను మెరుగైన చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఆటో డ్రైవర్ యాదగిరి అతివేగం, అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. స్కూల్ ప్రేయర్‌కు ఇన్ టైంలో రాని విద్యార్థుల్ని గాయత్రి వివేకానంద విద్యాలయ యాజమాన్యం గంటపాటు స్కూల్ బయటే ఎండలో నిలబెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో సమయానికి చేరుకోవాలన్న తొందరలో డ్రైవర్ ఆటోను అతివేగంగా నడిపి ప్రమాదానికి కారణమయ్యాడు.





విద్యార్థులను పరామర్శించిన ఎంఈఓ

మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ ఘటన స్థలాన్ని పరిశీలించి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా.. మిగతా విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. ప్రమాదానికి డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తే కారణమని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా త్వరలోనే ప్రైవేటు స్కూళ్లు, ఆటో డ్రైవర్లతో చర్చిస్తామన్నారు. కాగా ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్


(ఫైల్)

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శేఖాపూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. జహీరాబాద్ రూరల్ ఎస్సై సంగమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ మండలం శేఖాపూర్ గ్రామానికి చెందిన ఆకాష్ గౌడ్(16), మంగలి శివశంకర్, చంద్రశేఖర్‌లు జహీరాబాద్‌కు వస్తున్న క్రమంలో గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో ఆకాష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా.. మిగిలిన ఇద్దరు గాయపడ్డారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారన్నట్టు ఎస్సై చెప్పారు.

పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

ప్రమాద విషయం తెలియానే ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు స్థానిక ఏరియా ఆస్పత్రికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ప్రమాదానికి గల కారణాలను వెంటనే తెలుసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. ఆయనతోపాటు పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ ,విజేందర్ రెడ్డి,చిన్న రెడ్డి, అలి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

నవతెలంగాణ-పటాన్‌చెరు

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనలు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంగయ్య పేట గ్రామం కొల్చారం మండలంకు చెందిన సుధాకర్(23) మండలంలోని ఇస్నాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శ్రీశైలం వద్ద గత కొన్ని ఏండ్లుగా కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా మంగళవారం మధ్యాహ్నం ఇస్నాపూర్‌లోని తన రూమ్‌లో ఫ్యానుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.రూములో గాజులు ఉన్నాయని.. గొడవ కూడా జరిగిందని.. ఒక అమ్మాయి పైన అనుమానాలు ఉన్నట్లు మృతుడి అక్క అను సుజా ఫిర్యాదు మేరకు ఎస్సై అభిమాన్ సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో ఆరుట్ల గ్రామానికి చెందిన వల్లపు పుల్లయ్య (49) గత 25 ఏండ్ల క్రితం వచ్చి మండలంలోని ఇంద్రేశం ఆర్ కె -1లో నివాసం ఉంటున్నాడు. లేబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. కాగా గత కొంతకాలంగా అతనికి కడుపునొప్పి వస్తుండేది. ఈ క్రమంలో కడుపు నొప్పి భరించలేక మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మండలంలోని బచ్చుగూడ చౌరస్తా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన వేప చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చట్ పూజల ఏర్పాట్లపై సమావేశం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీలో చట్ పూజా ఏర్పాట్ల గురించి పోచమ్మబస్తీలోనీ దుర్గామాత ఆలయంలో కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆలయాన్ని శుద్ధి చేసి, పెయింటింగ్ పనులను పూర్తి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈసారి కూడా చట్ పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వరప్రసాద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, జె.జె సింగ్, అఖిలేష్ సింగ్, ఉద్యానంద్, శ్రవణ్, రాజ్ కుమార్, ముకేశ్, తివారి, లక్కన్, జితేందేర్, ఉదయ్, విజయ్, స్థానికులు పాల్గొన్నారు.

8న మాటూర్ ఫ్యాక్టరీ ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఈనెల 8న మాటూరు శివారులో గోదావరి గంగా అగ్రో ప్రొడక్ట్ చక్కెర ఫ్యాక్టరీ ఉదయం 11:30 గంటలకు ప్రారంభిస్తున్నట్టు ఫ్యాక్టరీ ఎండి సచిన్ గోయల్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సంజీవరెడ్డి పలువురు నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఫ్యాక్టరీ డైరెక్టర్ మహేష్ బండారి, వెంకట్ గోయల్, తెలిపారు. వివిధ మండలాల చెరుకు రైతులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజ ప్రారంభోత్సవంలో కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు

టెలీకామ్ బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబెర్‌గా ప్రసాది రవిశంకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ సంగారెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాది రవిశంకర్‌కి కేంద్ర ప్రభుత్వం టెలీకామ్ బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబెర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మెదక్ పార్లమెంట్ సభ్యులు, బోర్డు కమిటీ మెంబెర్ మాధవనేని రఘునందన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం ఎన్నో ఏండ్లుగా కృషి చేస్తున్న ప్రసాది రవిశంకర్ సేవలను గుర్తించి.. టెలీకామ్ బోర్డు అడ్వైసరీ కమిటీ మెంబెర్‌గా నియమించడం సంతోషంగా ఉదన్నారు. ప్రసాది రవి శంకర్ మాట్లాడుతూ.. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకుంటానన్నారు. ఈ అవకాశం అందించిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వడ్ల కొనుగోళ్లలో వేగం పెంచాలి



నవతెలంగాణ-హత్నూర

రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో స్వప్న అన్నారు. మండలంలోని దౌల్తాబాద్, మంగాపూర్, దౌలాపూర్, దేవులపల్లి, చందాపూర్ తదితర గ్రామాలను మంగళవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించి.. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం చేసి రైస్ మిల్లులకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీటి సౌకర్యం, గోనే సంచులు, హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫర్విన్ షేక్, డీపీఎం కొమరయ్య, డిప్యూటీ తహశీల్దార్ దావూద్,ఏటీఎం దేవేందర్, సీసీలు మహేష్, కల్పన, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఛార్జీలు తగ్గింపు



నవతెలంగాణ-హత్నూర

కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యక్షేత్రల దర్శనానికి, విహార యాత్రలకు, వివాహలకు అద్దెకిచ్చే ఆర్టీసీ బస్సులకు ఛార్జీలు తగ్గించినట్లు నర్సాపూర్ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రేట్లతో పోల్చితే పల్లె వెలుగు బస్సుకు రూ.11, ఎక్స్ ప్రెస్ బస్సుకు రూ.7, డీలక్స్ బస్సు రూ.8, సూపర్ లగ్జరీ బస్సుకు రూ.6 చొప్పున తగ్గించినట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బోడిశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బొడిశెట్టిపల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరినందన్ రావు మంగళవారం సందర్శించారు. గ్రామంలో పారిశుధ్య పనులను, స్మశానవాటిక, నర్సరీతో పాటు అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, చౌకదారుల దుకాణం కేంద్రాన్ని పరిశీలించి పలు దస్త్రాలను పరిశీలించారు. చెట్లను పరిరక్షించాలని.. చెట్ల వలన మానవ జీవనానికి మేలు జరుగుతుందన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామానికి చెందిన మోర బాలమణి మృతి చెందింది. ఆమె అంత్యక్రియల కోసం ఉమ్మడి జిన్నారం మండల శ్రీ వీరభద్ర సౌండ్ అండ్ డెకరేషన్ అసోసియేషన్ బృందం రూ.10,600 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నీలం రాము ,ఉపాధ్యక్షులు అన్నారం డి. వీరస్వామి సభ్యులు నరసింహ ,మంగంపేట్ కృష్ణ,సతీష్, లక్ష్మణ్,రాజ్‌కుమార్, మంబాపూర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ టీఏస్ ఈఈ 327 యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజు



నవతెలంగాణ-జోగిపేట

ఐఎన్‌టీయూసీ టీఏస్ ఈఈ 327 యూనియన్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏ.నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాంతీయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ కార్యదర్శి కే.భూపాల్ రెడ్డి.. సంగారెడ్డి యూనియన్ భవనంలో నూతన కార్యవర్గ సభ్యులకు దిశ నిర్దేశం చేశారు. జోగిపేట డివిజన్ నుండి ఉపాధ్యక్షులుగా ఏ. నాగరాజు, యు.జనార్ధన్, సంయుక్త కార్యదర్శిగా జి.రమేష్ కుమార్, షరీఫ్, భాశిరుద్దీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సర్కిల్ అధ్యక్షులు, డి వీరయ్య, కార్యదర్శి శ్రీకర్ రెడ్డి, కోశాదికారి పి వేంకటేశము, కార్యనిర్వహక అధ్యక్షులు వినోద్, ఈశ్వరప్ప.గోవింద రావు సభ్యులు పాల్గొన్నారు.

కురుమలు బీసీ(బి)గా స్పష్టంగా రాయించుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

నేటి నుంచి జరిగే కుల గణనలో కురుమ సోదరులందరూ తమ కులం పేరు వద్ద బీసీ(బి) అని స్పష్టంగా రాయించుకోవాలని మండల కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీది సత్యనారాయణ కురుమ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు పేరు పక్కన యాదవ్ అని రాసుకోవడంతో కురుమ జనాభా సరైన సంఖ్య రావడం లేదన్నారు. అదే మాదిరిగా బీసీ(బి) ఉన్న కురుమలు బీసీ(డి) లోకి వెళ్లాల్సి వస్తోందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బాధ్యతతో ఓటు నమోదు చేసుకోండి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు బాధ్యతగా ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవాలని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, టీచర్ల శాసనమండలి ఎన్నికల్లో ఓటరు హక్కు వినియోగించేందుకు 2021 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. అర్హులైన వారు ఫారం-18ను పూర్తిచేసి నేటిలోపు తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

మహిళా రైతులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని గంగారంలో మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల లిమిటెడ్ సీఈఓ విజయరాజు.. సీఈఎస్‌లో తెలుసుకున్న విషయాల గురించి మహిళా రైతులకు మంగళ వారం అవగాహన కల్పించారు. రైతులకు కంపెనీకి వాటాదనం కట్టడం.. వాటికి యొక్క ఉపయోగాలు క్లుప్తంగా వివరించారు. వివిధ పథకాలు గురించి చెప్పడం తోపాటు.. నూతన టెక్నాలజీ ఉపయోగించి అధికంగా దిగుబడి రాబట్టడం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఏ ప్రవీణ్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.



శరవేగంగా నిమ్జ్ భూముల సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిమ్జ్ భూ సేకరణ వేగవంతం అయింది. అందు లో భాగంగా న్యామతబాద్ గ్రామంలో నిమ్జ్ భూముల సర్వేను శరవేగంగా రెవెన్యూ అధికారులు చేస్తున్నారు. నిమ్జ్ పరిధిలో ప్రభుత్వ భూమి ఎన్ని ఎకరాలు ఉన్నది అనే విషయాల గురించి పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. ఈ సర్వేలో మండల సర్వేయర్ లాల్‌సింగ్, మండల గిర్ధవర్ శ్యామ్‌రావు, రెవెన్యూ సిబ్బంది రాములు, గ్రామ రైతులు ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పెద్దఎత్తున పాల్గొనాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఈనెల 8న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల బాంధవులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ఉదయం 11:00 గంటలకు హైదరాబాదులోని లక్డికాపూల్ ఆర్బిఐ ఎదురుగా రాష్ట్ర సంఘ అధ్యక్షురాలు కల్వ సుజాత ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-జోగిపేట

రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అందోల్ మండ లంలోని నాదులాపూర్ లలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరాతీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీల్లో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సీరియల్ రిజిస్టర్‌ను పరిశీలించారు. చివరి గింజ వరకు కొనాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ శివారులో హార్వెస్టర్ సాయంతో చేపట్టిన వరి కోత పనులను కలెక్టర్ పరిశీలించారు. వరికోత యంత్రం వేగం (ఆర్‌పీఎం) ఎంత పెట్టి కోస్తున్నారని యంత్ర యజమానిని ప్రశ్నించారు. కోత సమయంలో మిషన్ ఆర్పిఎం 18 కన్నా ఎక్కువ ఉండేలా చూడాలన్నారు. తద్వారా రైతుల ధాన్యంలో తాలు చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి , అదనపు డీఆర్‌డీఓ జంగారెడ్డి, ఆర్‌డీఓ పాండు, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, ఏపీఎం మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని అల్లిఖాన్‌పల్లి గ్రామానికి చెందిన విస్లావత్ సంతోష్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం రోజున మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు మండల తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, నాయకులు నారాయణ, అంజయ్య, ఇంగ్, నార్య నాయక్, తేజ్యా నాయక్, నర్సింలు, గోప్య నాయక్, తదితరులు, పాల్గొన్నారు.



రాఘవపూర్-కుసునూర్ బ్రిడ్జీ పూర్తి చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

అతి భారీ వర్షాలతో తెగిపోయిన రాఘవపూర్-కుసునూర్ రోడ్డు బ్రిడ్జిని వెంటనే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని సదరు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. బ్రిడ్జీ తెగిపోయి నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు చేపట్టకపోవడంత పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాటూరు, ఇటికేపల్లి, నాగ్వార్, నారాయణఖేడ్, చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండానే నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారని.. దెబ్బతిన్న ఈ రోడ్డులో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా అధికారులు బ్రిడ్జి పనులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రాబోవు రోజులు చిరుధాన్యాలవే..

- నిత్యవసర పంపిణీలో చిరుధాన్యాలు చేర్చేందుకు అసెంబ్లీలో చర్చిస్తా
- అఖిల భారత చిరుధాన్యాల చెల్లండ్ల సమాఖ్య నాలుగో జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ-జహీరాబాద్

రాబోవు రోజులన్నీ చిరుధాన్యం ఉత్పత్తులపైనే ఆధారపడి ఉంటాయని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి అనుసంధాన అఖిల భారత చిరుధాన్యాల చెల్లండ్ల సమాఖ్య నాలుగో జాతీయ సదస్సును డీడీఎస్-కెవికె ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మాణిక్ రావు, కెవికెల జాతీయ డైరెక్టర్ షేక్ మీరా, నా బర్డ్ ఆటారి జోన్ డైరెక్టర్ స్వాతి తివారీ, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు కృష్ణ తేజ, సంగారెడ్డి జిల్లా డిప్యూటీ మేనేజర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 10 రాష్ట్రాల్లో 15 సంస్థల నుండి సుమారు 100 మంది మహిళా రైతులు, ప్రతినిధులు, స్టాఫ్ సభ్యులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అక్కడకి రావటం తనకు చాలా ఆనందంగా ఉన్నదన్నారు. కొన్ని ఏండ్ల ఇక్కడి ప్రాంతంలో అన్నీ జొన్నలు లాంటి చిరుధాన్యలే ఎక్కువ కనిపించేవన్నారు. నేడు అందరికీ బియ్యం దొరకడంతో.. ఈ పంటలు పండించటం మానేశారన్నారు. పత్తి, వరికి ఎక్కువ ధర ఉందని రైతులు అటు వైపే మొగ్గు చూపుతున్నారని.. కానీ చిరుధాన్యాలు తింటేనే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ విషయంపై తనకు వీలైన సాయం చేస్తానన్నారు. అసెంబ్లీలో కూడా ప్రస్తావన తెస్తానన్నారు. ఆటారిజోన్ ఎక్స్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా మాట్లాడుతూ.. చిరుధాన్యాలు గూర్చి అందరూ మరచిపోయిన ప్రస్తుత కాలంలో ఇవే పంటలు పట్టుకుని గత 40 ఏండ్లుగా డీడీఎస్ మహిళలు చేస్తున్న కృషిలో తాము భాగస్వామ్యం అవడం ఆనందంగా ఉన్నద్నారు. ఆ పట్టుదలతోనే మర్చిపోయిన పంటల నుంచి.. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం జరుపుకునే వరకు వచ్చామన్నారు. నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ స్వాతి తివారి మాట్లాడుతూ.. అన్నీ విధాలుగా చాలా తక్కువ తీసుకుని ఎక్కువ ఇచ్చే పంటలు చిరుధాన్యాలు మాత్రమే అన్నారు. సాగు వ్యాప్తి చేయడానికి తాము అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు చిన్నా సన్నకారు రైతులకు యాంత్రికరణతో పాటు పశువుల కొనుగోలు కూడా నాబార్డు నుంచి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తావన్నారు. అంతకుముందు డీడీయస్ మాజీ సంస్థాపకులు కీర్తిశేషులు పి. వి. సతీష్‌కి ఒక నిమిషం మౌనం పాటించారు. ముందుగా డిడియస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. దివ్య మాట్లాడుతూ.. ఎంతో దూరం నుంచి వచ్చిన చిరుధాన్యాల చెల్లండ్లకు తన కృతజ్ఞతలు తెలిపారు.

అందరి సహకారంతోనే నేరాల అదుపు

- నేరాల నియంత్రణకు కార్డన్ అండ్ సర్చ్
- డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

అందరి సహకారంతోనే నేరాలను అదుపు చేయవచ్చని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం జహీరాబాద్ మండలంలోని షేకాపూర్‌తాండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ సెర్చ్ (కార్డన్ అండ్ సర్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాలతో జహీరాబాద్ సబ్‌డివిజన్ పోలీసులు, జిల్లా స్పెషల్ పోలీసులు మొత్తంగా 120 మందితో శేఖాపూర్‌తాండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు చెప్పారు. పదిమంది అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని.. సరైన పత్రాలు లేని 25 బైకులను, ఒక ఆటోను స్వాధీనపర్చుకున్నమన్నారు. అనుమానాస్పదంగా కనిపించిన అపరిచితులపై నిఘా ఉంచాలని, గంజాయి, ఘట్కా, గుడుంబా విక్రయదారులపై రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సూచించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి పండించినా లేక అక్రమ రవాణా చేసినా వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఆ వ్యవసాయ భూమిని జప్తు చేసి ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి సంక్షేమ పథకాలు కూడా అందవని హెచ్చరించారు. నేర ప్రవృత్తి కలిగిన ఎవ్వరైనా జిల్లా పోలీసుల సమక్షంలో లొంగిపోవాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి జిల్లా పోలీసు శాఖ నెంబర్ 8712656777 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సీఐ శివలింగం, జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాము నాయుడు, సబ్‌డివిజన్ ఎస్ఐలు, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామరావు, డానియెల్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

- డీఎంహెచ్వో గాయత్రి దేవి



నవతెలంగాణ-గుమ్మడిదల

గర్భిణులు పిండాభివృద్ధి కోసం పౌష్టికాహారంతో పాటు పండ్లు, ఆకుకూరలు, ఖర్జూరా అధికంగా తీసుకోవాలని డీఎంహెచ్ఓ గాయత్రీ దేవి అన్నారు. ఆరోగ్య మహిళ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కానుకుంట, గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో మంగళవానం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు పిండాభివృద్ధి చెందడానికి, రక్తహీనత కలిగిన వారు పౌష్టికాహారంతో పాటు పండ్లు, ఆకుకూరలు, బీట్రూట్ జ్యూస్ మరియు తురుము ఫ్రై లాంటివి తీసుకోవాలన్నారు. ఏమైనా అనారోగ్య ఇబ్బందులుంటే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులను వెంటనే సంప్రదించాలన్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణుల వివరాలు, తదితర విషయాలను సంబంధిత డాక్టర్స్ ప్రతిష్య, మధుకర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ప్రతిమ, మెడికల్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

పదేండ్లు అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యం

- తప్పుడు అరోపణలు చేస్తే ఊరుకోం
- మాజీ ఎమ్మెల్యే క్రాంతిపై కాంగ్రెస్ నాయకుల ఫైర్



నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని.. అలాంటిది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు తగదని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, సీనియర్ నాయకులు డిజి. వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్‌లు హెచ్చరించారు. మంగళవారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ.. రోడ్ల నిర్మాణ వ్యయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు అవాస్తవమన్నారు. అభివృద్ధి పనుల్లో అంచనాలు మారడం సహజమన్నారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్‌లకు బిల్లులను చెల్లించకపోవడంతో ఎందరో అత్మహత్యలు చేసుకున్న విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే ఓర్వలేక మంత్రిని బదనాం చేయడం పద్ధతి కాదన్నారు. ఫ్లెక్సీలు కడితే, స్వీటు బాక్సులను ప్రజలకు అందజేస్తే అక్రమంగా కేసులు పెట్టించిన చరిత్ర మీది అంటూ దుయ్యబట్టారు. 2 ఏండ్లకు ఒకసారి 10 నుంచి 12 శాతం ఎస్ఎస్ఆర్ రేట్లు పెరుగుతాయని తెల్వదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, కొరబోయిన నాగరాజ్, దుర్గేష్, చందర్ నాయక్, మాజీ వార్డు సభ్యుడు చింతకుంట శివకుమార్, నాయకులు డి.శ్రీనివాస్, రాజశేఖర్, నాగయ్య, అనిల్, రాజు, నందు, అబ్బాస్ అలీ, నాగరాజ్, మాణిక్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హింద్ వేర్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లోని ఏడో సెమిస్టర్ విద్యార్థులు ఇస్నాపూర్‌లోని హిండ్‌వేర్ ఫ్యాక్టరీని మంగళవారం సందర్శించి.. వారి ట్రూఫ్లో ఉత్పత్తులతో సహా పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి అవగాహన ఏర్పరచుకున్నారు. తమ పాఠ్యాంశాలలో భాగమైన వర్కింగ్ డ్రాయింగ్‌లపై దృష్టి సారించడమే గాక, ఆర్కిటెక్చరల్ మెటీరియల్స్ ఆచరణాత్మక వినియోగ విధానాలను స్వయంగా గ్రహించారు. మరీ ముఖ్యంగా ఐజీబీసీ ప్లాటినం రేటింగ్ పొందిన పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సమకాలీన ఆర్కిటెక్చర్‌లో అవసరమైన అంశాలు, స్థిర తయారీ పద్ధతులు, డిజైన్ ప్రక్రియలపై లోతైన అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి, వ్యర్థాలు, వర్షం పైపులను, వాటి విభిన్న విధులు, నిర్మాణ రూపకల్పనలో తీసుకుంటున్న మెళకువలను పరిశీలిం చారు. పీవీసీ. యూపీవీసీ, సీపీవీసీతో సహా వివిధ రకాల పైపుల క్లిష్టమైన తయారీ ప్రక్రియలను వీక్షించారు. నిర్మాణ పదార్థాలపై లోతైన అవగా హనను వారు పెంపొందించుకున్నారు. హిండ్‌వేర్ లిమిటెడ్ సినియర్ మేనేజర్ సురేష్‌కుమార్ తన నైపుణ్యాన్ని, విస్తృత అవగాహనను విద్యార్థులతో పంచుకున్నారు. గీతం అధ్యాపకులు ముక్తీశ్వర్, జబ్బార్ అహ్మద్, స్నిగ్ధ రాయ్ తదితరులు విద్యార్థులకు పరిశ్రమ సందర్శన అనుభవాన్ని అందించారు. ఈ పారిశ్రామిక సందర్శన తమ విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక మైలు రాయని, ఇది వాస్తుశిల్పంలో స్థిరమైన రూపకల్పన పద్ధతుల ప్రాముఖ్యతను బలపరుస్తుందని ముక్తీశ్వర్ అభిప్రాయపడ్డారు. హింద్ వేర్ యాజమాన్యానికి గీతం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

సొంత ఖర్చుతో పాఠశాలకు మెరుగులు



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ సుభాష్ తనసొంత ఖర్చులతో పాఠశాలకు మెరుగులు దిద్దుతున్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో.. తన సొంత డబ్బుతో సిమెంట్ కడ్డీలు వేయించారు. అందులో నుండి జంతువులు, మూగజీవాలు పాఠశాల లోపటికి రాకుండా ఉండడానికి జాలిని ఏర్పాటు చేశారు. విద్యార్థులు కూర్చోడానికి సీసీ కాంక్రీట్ వేయించారు. విద్యార్థులు తమ పిల్లలుగా భావించి వారికి అన్ని విధా లుగా సౌకర్యాలు కల్పిస్తున్నందు కు విద్యార్థుల తల్లిదండ్రులు హెడ్మాస్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కూడా నిధులు మం జూరు చేసి పాఠశాలను బాగుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన వావిలాలలో శ్రేయోభిలాషులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య మంగళవారం ఘనంగా జరిపారు. మిత్రులతో పాటు పలువురు పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో పాటు పలు రాజకీయ పక్షాల నాయకులు, అభిమానులు హాజరయ్యారు.

కళాశాల సమయానికి బస్సులు నడపాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-తూప్రాన్



కళాశాలల సమయానికి బస్సులు నడిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనాపూర్ గేట్ దగ్గర రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ మాట్లాడుతూ.. మండలంలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన 50 మంది విద్యార్థులు పలు కళాశాలలో చదువుతున్నారని.. అయితే కళాశాలల సమయానికి బస్సులు రాకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలల సమయం 9:00 గంటలకు వుంటే బస్‌లు మాత్రం 10:30కి వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి సమయానికి నడిపించాలని డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు.

రైతులకు అండగా నిలుస్తాం

నవతెలంగాణ-నిజాంపేట



కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి వడ్లను వెంటనే కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షులు చిమ్మనబోయిన చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల ఉపాధ్యక్షులు సిద్దరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన రోజే రవాణా చేపట్టాలి

నవతెలంగాణ-మెదక్

కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నర్సాపూర్ మండలం ఎర్రకుంట తాండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్‌ల ద్వారా పరిశీలించారు. కాగా తేమ శాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. అయితే సన్నరకం దొడ్డురకం విక్రయాలను వేరువేరుగా చేపట్టాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తున్నదన్నారు. ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కలెక్టరు వెంట నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

- లక్షల చెక్కును అందజేసిన డిఈఈ చాంద్ పాషా ....
- మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కు అందజేత....

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండలం పరిధిలోని చిట్యాల్ గ్రామానికి చెందిన పోతారపల్లి లచ్చయ్య అతని బోర్‌బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై ఇటీవలే మరణించాడు. మృతునికి ప్రభుత్వం తరపున రూ.5లక్షల ఆర్థికసాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును మృతుడి భార్య లలితకు డీఈఈ చాంద్ పాషా, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. అనంతరం బాధితురాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ వేణు, చిట్యాల్ తాజా మాజి ఎంపీటీసీ సుభాష్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపో కుండా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాసాయి పేట తహసీల్దార్ జ్ఞాన జ్యోతి అన్నారు. మండల పరిధిలోని అచ్చంపేట, ఎద్దులపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సీఈఓ సిద్దయ్య, డైరెక్టర్లు నరసింహులులతో కలిసి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతోపాటు.. సన్న రకానికి రూ.500 బోనస్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ.. కనీస సన్మానం కరువు

నవతెలంగాణ-పాపన్నపేట



ముప్పై ఏండ్లకు పైగా సేవలందించిన ఓ ఉద్యోగికి విరమణ సమయంలో కనీస సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించలేదు. ఈ ఘటన ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయలలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఏడుపాయల వనదుర్గ భవాని దేవాదాయ ధర్మాదాయ శాఖలో గత 30 ఏళ్ళ పాటు సేవలు అందించిన జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ.. ఐదు రోజుల క్రితం ఉద్యోగ విరమణ అయ్యారు. గత నెల 31న విధులు నిర్వర్తించి.. విరమణ అనంతరం సాదాసీదాగా ఇంటికి పయనమయ్యాడు. అయితే ఆయనకు ఎలాంటి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించకపోవడంతో.. ఆయనే క్షేత్ర సత్రంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆలయ ఈఓ తమ కార్యాలయానికి రావాలని ఆదేశించి.. అక్కడే ఉన్న కండువాతో సత్కరించారు. మంచి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి.. సత్కరించాల్సింది పోయి ఈఓ కార్యాలయంలో పక్కన ఉన్న కండువానే కప్పి మమ అనిపించడం పట్ల ఆయన.. తనతోటి ఉద్యోగులతో మనోవేదన చెందాడు. పారదర్శకంగా 34 ఏండ్లపాటు విధులు నిర్వర్తిస్తే ఇలా అగౌరవపర్చడం సరికాదని వాపోయారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

నవతెలంగాణ-టేక్మాల్



అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడం కోసం టీపీటఎఫ్ సిద్ధంగా ఉన్నదని ఆ శాఖ రాష్ట్ర కౌన్సిల్ హీరా లాల్ అన్నారు. టీపీటీఎఫ్ మండల నూతన శాఖను మంగళశారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా ఎండి.చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఎం.మురళి, ఉపాధ్యక్షులుగా పి.నాగభూషణం, రాజయ్య, ఎండి సాజిద్ పాషా, కార్యదర్శులుగా, ఎండి హబీబ్, మల్లేశం, ఎండి మౌలానా, జిల్లా కౌన్సిలర్‌లుగా పి శ్రీనివాస్, వి ఉమామహేశ్వర్, డి కిషన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర కౌన్సిల్ హీరాలాల్ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

చిలిపిఛెడ్ ఎస్సై బదిలీ

నవతెలంగాణ-చిలిపిచేడ్



చిలిపిచేడ్ మండల ఎస్సై బి.యాదగిరి మెదక్ హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ అయ్యారు. నేటి నుంచి చిలిపిచెడు పోలీస్ స్టేషన్ బాధ్యతలు ఏఎస్ఐ మిస్బా ఉద్దీన్ ఇంచార్జ్‌గా ఉండనున్నారు.

హత్యాయత్నం చేసిన వ్యక్తి అరెస్టు రిమైండ్

- డిఎస్పీ ప్రసన్నకుమార్

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సోమవారం ఉదయం దివ్య కృప పై జరిగిన హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు దనసిరి చైతన్యను 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇన్స్‌స్టా గ్రామ్ లో 2022 నుంచి దివ్య కృపతో పరిచయం చేసుకుని ప్రేమ పేరుతో వేధించడంతో అమ్మాయి అతడిని దూరంగా ఉంచిదని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. ఆ కోపంతో నిందితుడు యువతిపై హత్య యత్నానికి పాల్పడినట్లు డిఎస్పి తెలిపారు. నిందితుడిని మెదక్ పట్టణం బస్టాండ్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద సెల్ ఫోన్, రక్తపు మరకలు అంటిన షర్టును స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

తెలియని వారితో పరిచయం పెచుకోవద్దు

అమ్మాయిలు తెలియని వారితో, పరిచయం లేని వారితో, ఇన్స్ స్టా గ్రామ్‌లో ఇతర సామాజిక మాధ్యమాలలో సమాచారం పంచుకోవద్దని డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. పరిచయం లేని వ్యక్తులకు ఫోటోలు వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దన్నారు. అమ్మాయిలను ఎవరైనా ఆకతాయిలు ఫోన్లోగాని ఎక్కడైనా కానీ బస్టాండ్ వద్దగాని వేధించినట్లు గుర్తిస్తే వెంటనే షీ టీంకుకాని, 100 కాల్ గాని ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కాలేజీ పరిసరాల్లో విద్యార్థులను వేధిస్తే ప్రిన్సిపాల్ దృష్టికి తేవాలని డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కొనేదెప్పుడు....?

- అలంకరణ కోసమే కేంద్రాల ప్రారంభం
- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ

నవతెలంగాణ-కౌడిపల్లి



అలంకరణ కోసం మాత్రమే జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్టు ప్రజా ప్రతినిధులు శైలి ఉన్నదని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ విమర్శించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుమారుగా నెలరోజులుగా కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్లు తీసుకొచ్చినా.. నేటివరకు సెంటర్లలో వడ్లు కొనకపోవడం సిగ్గుచేటని మండిపడారు. ఆరుగాలం కష్టపడి పండించి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తూకం వేయకపోవడంతో.. వడ్లకు కావలి కాయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకస్మాత్తు వానలతో భయాందోళనలో కాలం వెల్లదీస్తున్నారన్నారు. వడ్లు ఆరబెట్టడానికి నెలరోజుల క్రితం తెచ్చిన టార్పలిన్ కవర్ల కిరాయిలు తడిసిమోపెడు అవుతున్నాయన్నారు. ప్రారంభోత్సవాల్లో ఆర్భాటంగా ఫొటోలు దిగుతున్నారే తప్పా.. ఎక్కడా ఒక గింజ కూడా కొనుగోలు చేయకపోవడం సరికాదన్నారు. 2, 3 రోజుల్లో జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయని పక్షంలో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున్న పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, సభ్యులు మల్లేశం, శేఖర్ రైతులు పాల్గొన్నారు.

రోడ్డులేక ధాన్యం తరలించడానికి ఇబ్బందులు

నవతెలంగాణ-నిజాంపేట



పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకురావాలంటే.. పొలాల వద్ద సరైన దారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని నిజాంపేట గ్రామ రైతులు వాపోతున్నారు. పొలాల వద్ద పండిస్తున్న చెరుకు, వరి, మొక్కజొన్న, లాంటి పంటలను ఎడ్లబండ్లలో కానీ, ట్రాక్టర్‌లో గానీ తీసుకెళ్లాలంటే.. సరైన దారిలేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు నుంచి ఇనాం భూముల వరకు రోడ్డు వేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. సుమారు 2 కిలోమీటర్ల మేర ఉన్న ఈ దారి.. గతంలో చాలా వెడల్పుగా ఉండేదని రానురాను పిల్లతోవ మాదిరిగా చేశారన్నారు. రోడ్డును పూర్తిగా మూసేసే విధంగా కొందరు రోడ్డు స్థలాన్ని కూడా ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్డు వేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు వేసి రైతుల ఇబ్బందులు తొలగించాలి



రైతుల పొలాల వద్దకు, బోరు బావుల కాడికి రోడ్లు తీసుకోవాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అందుకు ప్రభుత్వం కూడా సాయం చేస్తుందని చెప్పారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు నుంచి ఇనాం భూముల వరకు రోడ్డు వేయాలి.

బజారు శ్రీనివాస్ గౌడ్, రైతు నిజాంపేట వాసి

ఒక్క రూపాయికే రూ.5 లక్షల ఇన్సూరెన్స్

- కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరితో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులకు రూ.1 రూపాయికే రూ.5 లక్షల ప్రమాద భీమా (ఇన్సూరెన్) చేయిస్తామని కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రైవేట్, ఉపాధ్యాయులు, పట్టభద్రులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానాన్ని పట్ట భద్రులతో పంచుకున్నారు. తాను కరీంనగర్ మేయర్ ఉన్నప్పుడు 1 రూపాయికే నల్లా కనెక్షన్‌తో పాటు ఒక్క రూపాయికే అంత్యక్రియల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సందర్భంలో దేశ వ్యాప్తంగా మున్సిపల్ సమీక్ష సమావేశంలో ప్రధాన మంత్రి మోడీ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ సమావేశంలో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కరీంనగర్‌ను గుర్తు చేస్తూ తనను అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో దిగుతున్నానని తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్సీగా పట్ట భద్రులు, ప్రభుత్వ ప్రయివేట్ టీచర్ల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా సంస్కరణలు తీసుకొస్తానన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని, ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో 490 సెంటర్లు ప్రారంభించడం జరిగిందని, 1870 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రవాణా సంబంధిత విషయాల్లో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చెరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తహశీల్దార్, సింధు రేణుక డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య ఉపకేంద్రం, పల్లె దవాఖానల పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు. హాస్పటల్‌కు ఆయుష్మాన్ భారత్ కింద డాక్టర్‌ను కూడా నియమించినట్టు గుర్తు చేశారు. ఈ నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గతేడాది ఒక కోటి 43 లక్షలు మంజూరు కాగా.. ఇప్పటి ధరల రీత్యా రెండు కోట్ల 45 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి టెండర్లు ప్రక్రియ ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, ఎమ్ఎల్‌హెచ్‌పి సాయి కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం బాలమణి, సర్వేయర్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నసిరుద్దీన్, అజయ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

- లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి



వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల పరిధిలోని కాసులాపూర్, జప్తి శివునూర్ వరి రైతులతో మంగళవారం నేరుగా మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. మెదక్ జిల్లా డీసీఓతో ఫోన్లో మాట్లాడి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కొబ్బరి కాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదు, ప్రభుత్వానికి, మెదక్ ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధాన్యాన్ని తూకం వేసి కర్షకులను ఆదుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా రైతులను నిండా ముంచిందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ధర్నా చేయాల్సి వచ్చేదని అబద్ధాలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వడ్లు కొనకుండా తప్పించుకోవడానికి మాయిశ్చర్ 17 శాతం అని చెప్పి ఇప్పుడు 14 శాతం ఉండాలని కొర్రీలు పెడుతుందన్నారు. వడ్లు అకాల వర్షాలకు తడిచి ముద్దయి మొలకలు వస్తున్నాయని, దీనివలన రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, శంకరం పేట అధ్యక్షుడు పట్లోరి రాజు, వైస్ ఎంపీపీ సుజాత, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాగా రెడ్డి, గొండా స్వామి యాదవ, ఏశబోయిన యాదగిరి యాదవ్, నర్సింగ్ రావు, అంజయ్య, శ్రీనివాస్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పట్ల హర్షం

నవతెలంగాణ-తూప్రాన్



సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, వృత్తి, ఉపాధి, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సమగ్ర ఇంటింటి సర్వే' పట్ల తూప్రాన్ మున్సిపల్ చైర్మెన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి.. తొలిసారిగా అధికారంలోకి వచ్చి ప్రజాపాలనలో భాగంగా సర్వేకు స్ఫూర్తినిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పెద్దలకు, డెడికేటివ్ కమిటీ పెద్దలకు, ఆ కమిటీ వేయడానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సమాచారం అందించి విజయవంతం చేయాలన్నారు. కుటుంబ సభ్యులు సరైన సమాచారం ఇవ్వడం వల్ల సరైన ప్రణాళికలకు అవకాశం కలుగుతుందన్నారు. సర్వే చేసేవారు సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. సర్వే సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు చేయడానికి అన్ని స్థాయిల అధికారులు, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడైనా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. 15 రోజులపాటు జరిగే ఈ సర్వేకు సర్వే సిబ్బంది ఇంటికే వస్తారు కనుక ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.

విద్యుత్ షాక్ గురై కాడెద్దు మృత్యువాత

నవతెలంగాణ-తొగుట



విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృత్యువాతకు గురైన ఘటన మండలంలోని కాన్గల్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన దోమల కొమురయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజుల క్రితం వరి పంటను కోసి వడ్లను కొనుగోలు కేంద్రానికి తరలించారు. మేతకోసం కాడేద్దులను పొలంలోకి వదిలారు. ఎద్దు మేత మేసుకుంటూ ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్ళి మేత మేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాకుకు గురై మృత్యువాతకు ప్రభుత్వం, విద్యుత్ అధికారులు స్పందించి తగిన సహాయం అందించాలని రైతు కోరుతున్నారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

దళారి వ్యవస్థను వెంటనే అరికట్టాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్‌టౌన్



దళారుల వ్యవస్థను వెంటనే అరికట్టాలని.. వడ్ల తేమశాతం 17కు పెంచాలని, అన్ని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ మాజీ జెడ్పి వైస్ చైర్ పర్సన్, యం.లావణ్యరెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బీఆర్ఎస్ శ్రేణులతో అదనపు కలెక్టర్ నగేష్‌ను కలిసి మంగళవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే సేకరించి తూకం వేయాలని కోరారు. ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, అన్నిరకాల మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాలలో కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా చేపట్టాలని, ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రవాణా చేయాలని, రైస్‌మిల్లర్లు, రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోని చర్యలు తీసుకోని ట్రక్‌షీట్ అందజేయాలి కోరారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజు, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజగౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, మెడిశెట్టి శంకర్, మధు, మోహన్ రాథోడ్, రామచంద్రారెడ్డి, సాయిలు, లింగం ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కలకలం

- చాక్లెట్ ఆశ చూపి బాలికను కిడ్నాప్ చేసి నాలుగు గంటలు బంధించారు
- అనంతరం వదిలి వెళ్లిన కిడ్నాపర్లు
- మండల వ్యాప్తంగా చర్చనీయ అంశంగా ఘటన
- ఘటనపై దర్యాప్తు జరుపుతున్న పోలీసులు
- దుండగులను త్వరగా పట్టుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రాయపోల్

పచ్చని పల్లెలో కిడ్నాప్ కలకలం రేపి గ్రామస్తులను కలవరింతకు గురిచేసింది. ముక్కు పచ్చలారని ఓ చిన్నారిని చాక్లెట్ ఆశ చూపి కారులో తీసుకెళ్లిన దుండగులు నాలుగు గంటల అనంతరం మళ్లీ తిరిగి గ్రామ సమీపంలో వదిలి వెళ్లడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఈ ఘటనతో మండలం మొత్తం ఉలిక్కిపడింది. పిల్లల భద్రత గురించి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు బాలిక తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఆదివారం 11:00 గంటల సమయంలో స్నేహితురాలు ఇంటికి నోట్ బుక్ కోసం వెళ్లగా కారులో వచ్చిన దుండగులు ఆ బాలికకు చాక్లెట్ ఇస్తామని నమ్మబలికారు. వద్దని బాలిక వారించగా కారులోంచి దిగిన ఒక దుండగుడు బాలికను తీసుకెళ్లి కారు డిక్కీలో వేసుకొని వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12:00 గంటల ప్రాంతం నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు బాలికను కారులో బంధించి వివిధ ప్రాంతాలను తిప్పిన దుండగులు సాయంత్రం 4:00 గంటల ప్రాంతంలో గ్రామ సమీపంలో బాలికను విడిచి వెళ్లారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు దౌల్తాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గ్రామంలో ఉన్న సిసిటీవీల పుటేజీల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

దుండగులను త్వరగా పట్టుకోవాలి

ప్రశాంతమైన పల్లెలో కిడ్నాప్‌లకు పాల్పడే దుండగులు వచ్చి పిల్లలను తీసుకెళ్లడం తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురిచే స్తుంది. ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా, మరి ఏ తల్లిదండ్రులకు బిడ్డల రక్షణ విషయంలో ఆందోళన చెందకుండా ఉండాలంటే దుండగులను త్వరితగతిన పట్టుకొని తగిన శిక్ష విధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-చేర్యాల



మండల పరిధిలోని నాగపురి, పెద్దరాజుపేట గ్రామాలలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలోని కొనుగోలు తీరును, వడ్ల తేమ శాతంతో పాటు సమస్యలను రైతులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సన్న వడ్ల కొనుగోలు కేంద్రం దూరంగా ఉందని దీనివల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ దేవ్ ఆర్య అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌తో పాటు మండల రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు మల్లేశం సేవలు అభినందనీయం

నవతెలంగాణ-రాయపోల్



ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమే వారి సర్వీసులో అనేక ప్రాంతాలలో పని చేయాల్సివస్తుందని అప్పాయి పల్లి ప్రధానోపాధ్యాయులు సంధ్య అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం అప్పాయి పల్లి పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మల్లేశం కు పాఠశాలలో ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన మల్లేశం విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. ప్రధానోపాధ్యాయులు మల్లేశం-శోభ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామస్తులు, ప్రజాప్రతి నిధులు అన్నదమ్ములలాగా కలిసిమెలిసి పనిచేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సంధ్య తాజా మాజీ సర్పంచ్ సుగుణ, తాజా మాజీ ఉపసర్పంచ్ కేశబోయిన ప్రభాకర్, చైర్మన్ అశోక్, వై చైర్మన్ భాగ్య, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైనది

- పాఠశాల ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైనదని మనం డబ్బులకు అమ్ముడు పోకుండా మంచి నాయకుని ఎన్నుకోవాలని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు పాఠశాలలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ స్కూల్లో హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ఎన్నుకోవడానికి ఎలక్షన్లు నిర్వహించామని తెలియజేశారు. ఓటు హక్కును నిజాయితీగా వేసి సరైన నాయకుడని ఎన్నుకున్నట్లయితే మన సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలెందర్ , ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తహశీల్దార్ జి. సరిత మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థు లకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని మెను ప్రకారం అందించాలని నిర్వ హకులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గులాం అజీజ్

నవతెలంగాణ-గజ్వేల్



ఎన్నికల ముందు మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చిందని రాష్ట్ర రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రచార కార్యదర్శి గులాం అజీజ్ అన్నారు. మంగళవారం రేషన్ షాపులో ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కమిషన్లు పెంచుతామని, అదే విధంగా గోడౌన్ నుంచి కాంట వేసిన తర్వాత బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. గౌరవ వేతనం కింద నెలకు రూ 5 వేల జీతం ఇస్తామని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. హమాలీల కమిషన్లు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు హమాలీలు రేషన్ షాప్‌ల వద్ద బియ్యం దించితే రేషన్ డీలర్స్ డబ్బులు చెల్లిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో గోధుమలు పంపిణీ చేస్తుండగా గజ్వేల్‌లో మాత్రం గోధుమలు పంపిణీ చేయడం లేదన్నారు. రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని బయ్యారం మాజీ సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిధులు మంజూరు చేయడం లేదన్నారు. అప్పులు చేసి పనులు పూర్తి చేశామన్నారు. చాలామంది సర్పంచులు అప్పులు చేసి పనులు పూర్తి చేశారని దీనిపై ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు. సర్పంచులు సొంతంగా డబ్బులను చెల్లించి పనులు చేయించారన్నారు. హరితహారం, పారిశుద్ధ్యం తదితర వాటికి నిధులు కేటాయించి పనులు చేయించామన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ- గజ్వేల్



ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపైన ప్రశంసలు కురిపించాల్సిన ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కన్న యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో ఆరు గ్యారంటీల అమలు దశలవారీగా జరుగుతున్నాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వరంగా మారిందని మరిన్ని బస్సులు కేటాయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడానికి సమయం కేటాయిస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. రాబోయే కాలంలో అన్ని గ్యారెంటీలను అమలు చేసి ఇచ్చిన హామీలను పూర్తి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక మంది పేదలకు స్థలం ఉంటే ప్రభుత్వం ఐదు లక్షలు రుణమిస్తుందన్నారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం

- సీఐ ముత్యంరాజు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించినట్లు గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు తెలిపారు. మంగళవారం భాదితునికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ ముత్యంరాజు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం ధరణి మహేష్ గజ్వేల్ పట్టణంలో ఫోను పోగోట్టుకున్నాడని, ఈ మేరకు పోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబుల్ సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను స్వాధీనం చేసుకొని మహేష్‌కు అందజేశామని తెలిపారు. ఫోన్ పోగోట్టుకున్న వారు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చన్నారు. అనంతరం కోల్పోయిన ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్లు అమ్మితే కొనవద్దని సూచించారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు



రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలని బంజారా విజయ డైరీ అధ్యక్షుడు జంగిలి మల్లేశం కోరారు. మంగళవారం మండలంలోని మర్మముల, శివారు బంజారా, గ్రామంలో గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలను విజయ డైరీ అధ్యక్షుడు జంగిలి మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా ఉండేందుకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ఎం పర్వయ్య, వెటర్నరీ అసిస్టెంట్ నవిన్ ఆఫీసు సబార్డినేట్ సత్యం, గోపాలమిత్ర రాజు విజయ డైరీ కార్యదర్శి ఇంఢ్ల చంద్రమౌళి, సభ్యులు ఆంజనేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో లంబాడీలు 'గోర్ బోలి'గా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన కులగణలో తెలంగాణలో వున్న లంబాడీ సోదరులు గోర్ బోలిగా నమోదు చేసుకొని గిరిజనుల ఐక్యతను చాటాలని మంగళవారం గుగులోత్ రాజు నాయక్ కోరారు. భారత దేశంలో లంబాడీలు ఎక్కడున్నా ఒకే యాసా ఒకే భాషతో మాట్లాడేవాళ్లన్నారు. మన సాంస్కృతిక సాంప్రదాయాలకు కట్టుబడి మన భాషను గుర్తించే విధంగా అందరూ కుల గణనలో బోరుబోలి భాషను నమోదు చేసుకొని గిరిజనుల ఆత్మగౌరన్ని కాపాడాలన్నారు .ప్రతి ఒక్క గిరిజన సోదరుడు ప్రతి ఒక్క తండాలో తెలియని వాళ్లకు తెలియపరచి ప్రతి ఒక్కరూ మన సమాజాన్ని ముందుకు నడపాలని పేర్కొన్నారు. మన భాషను, యాసను కాపాడుకొని మన ఐక్యతను చాటాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో మృతి చెందిన చాకలి బాలయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి, కాస కిష్టయ్యలు పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలన్నారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు తోట అంజిరెడ్డి, దార మల్లయ్య, భైరయ్య వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ఎర్ర జెండాతోనే ఏదైనా సాధ్యం



- కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర రాష్ట ప్రభుత్వాలు
- కార్మిక, కర్షక అనుకూల విధానాలపై సీపీఐఎం నిరంతర పోరాటం

నవతెలంగాణ-కొండపాక

ఎర్ర జెండాతోనే ఏదైనా సాధ్యమని సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పార్టీ మండల మూడవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా అంటేనే పోరాటం అని అలాంటి ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏదైనా సాధించాలంటే ఎర్రజెండాతోటే సాధ్యమని తెలిపారు. ఆనాటి నిరంకుశ నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది ఎర్రజెండా పార్టీ అని గుర్తు చేశారు. నేడు సంపద సృష్టించే కార్మిక, కర్షక అనుకూల విధానాలను వీడి పెట్టుబడిదారీ కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు వేలాది కోట్లు దోచిపెడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు వేలాది కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టి దేశానికి ప్రమాదాన్ని సృష్టిస్తుందన్నారు కలిసి ఉన్న ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తుందని తెలిపారు అదేవిధంగా రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నట్లు తెలిపారు

నేడు దేశంలో ఉన్న బూర్జువా పార్టీలను ప్రతిఘటించిన నాడే కార్మికుల, కర్షకులకు అనుకూల పరిస్థితులు సాధ్యమవుతాయన్నారు. దోపిడి విధానం పోయి సమ సమాజం సిద్ధిస్తుందన్నారు. నిత్యం కార్మికులు, కర్షకుల కోసం నిర్వహించే పోరాటాల్లో శ్రామికులు, కర్షకులు పాల్గొనాలని కోరారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రైతుల, కార్మికుల, శ్రామిక ప్రజల బతుకులు రోజురోజుకు దుర్భరంగా తయారవుతున్నాయన్నారు. ఈ కార్పొరేటు అనుకూల విధానాలను అమలు చేసే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడా సంపన్న కార్పొరేట్ లకే కొమ్ముగాస్తున్నాయని దీనిపై శ్రామికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున సిపిఎం నిర్వహించే పోరాటాల్లో భాగస్వాములు కావాలన్నారు. సిపిఎం నిర్వహించే పోరాటాల్లో మహిళలు, యువకులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలపర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు అందవలసిన రైతు భరోసా రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండానే ఒక లక్ష 50 వేల కోట్ల రూపాయలు మూసి పేరుతో వృధా చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని గ్రామాలన్నింటికీ దేవాదుల తపస్ పల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ ద్వారా చెరువు కుంటలు నింపే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రజలు ఐక్యమత్యంతో రావాలని అన్నారు. డిసెంబర్ ఒకటి, రెండవ తేదీన గజ్వేల్ పట్టణంలో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడోజు కనకచారి, నాగరాజు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి, జగపతి నాగరాజు, ప్రభాకర్, నర్ర ప్రతాపరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు గజబింకర్ బాలకిషన్, దాసరి బాలమల్లు, కొమురయ్య, దొమ్మాట బెల్లమయ్య, అమ్ముల బాలలక్ష్మి, బర్మా భారతి, కళావతి, మరపడగా ఎల్లయ్య, మల్లేశం, పోశయ్య, యాదగిరి, లచ్చవ్వ, మల్లమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలను ప్రారంభించాలి

- కేంద్రాలను పోటీలు పడి ప్రారంభించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి,ఎమ్మెల్యే
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం వెంకట మావో మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం నుంచి వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే ఏ ఒక్క రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదన్నారు. అధికార కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోటీలు పడి మండలంలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత పది, పదిహేను రోజుల క్రితమే ప్రారంభించారని ఇప్పటివరకు మండలంలో ఏ ఒక్క రైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని విమర్శించారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాలు వేసి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. వరి కోతలు పూర్తి చేసుకుని రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి ఆరబోసుకుని ఎదురు చూస్తున్నప్పటికీ కొనుగోల్లు చేపట్టకుండా, కాంటాలు ప్రారంభించకుండా కాలయాపన చేస్తుండడంతో రైతులు ఎదురుచూస్తూ ప్రైవేటు వ్యాపారస్తులకు తమ ధాన్యాన్ని అమ్ముకుంటు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరుగాలం కష్టపడి కొనుగోలు కేంద్రాలకు తెచ్చినప్పటికీ ఐకెపి, పిఏసీఎస్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే కాంటాలు పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లర్లకు ధాన్యాన్ని చేర్చే విధంగా అధికారులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, బట్టు నరసయ్య, శనిగరం తిరుపతి, కాళీ మల్లేశం, బైటి ఎల్లయ్య, కొలుపుల ఐలయ్య, ఖాళీ ఐలేని, ఎంటె శ్రీనివాస్, మల్లం బిక్షపతి, కర్రె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సెలవులు లేకుండా పనిచేస్తున్నాం పర్మినెంట్ చేయండి

- మహా ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలి
- పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సెలవులు, పండుగలు లేకుండా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎటువంటి ఆదివారంగాని పండుగ సెలవులు గాని లేకుండా పనులు చేస్తున్నారన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం వచ్చిన తర్వాత సిబ్బందిని ఇబ్బందుల పాలు చేస్తూ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పంచాయతీ ఉద్యోగులకు పి ఆర్ సి కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు నోచుకోని పరిస్థితి ఉందన్నారు. గత 40 సంవత్సరాలుగా పాలకులు మారుతున్నారే తప్ప పంచాయతీ కార్మికుల బతుకులలో మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని హామీ ఇచ్చి నేటికి పది నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అనేకమార్లు ధర్నాలు దీక్షలు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 51 జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పోరాటాలను ఉధృతం చేయడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీకాంత్, బాలు,కార్మికులు శంకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు హర్షనీయం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



బీసీ సంక్షేమ సంఘం తరపున హైకోర్టులో వేసిన తీర్పు ఫలితమే తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యేక డెడికేటెడ్ మిషన్ ఏర్పాటు చేసిందని బీసీ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు వల్లపు నర్సింలు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ కులాలు ఏకధాటిపై పనిచేస్తున్నాయన్నారు. బీసీ కులాలు ప్రజలు ధైర్యంగా బయటకు వచ్చి బీసీలుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి సిద్దిపేట జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసి, ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ లభిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పాఠశాలలో గురుకుల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు వర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎంఆర్ఎఫ్ నిధి సంజీవనిలా పనిచేస్తుందని కొల్గురు గ్రామ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన నీరుడి హంసవ్వకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం చేయించుకునే సమయంలో స్తోమతకు మించి వైద్య ఖర్చుకు సీఎంఆర్ఎఫ్ పనిచేస్తుందన్నారు. గత 15 ఏళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిరుపేదలు ఎంతో మంది ఈ నిధులను వినియోగించుకున్నారన్నారు. గ్రామానికి చెందిన హంసవ్వ వైద్యం కోసం రూ.13,500 మంజూరయ్యాయన్నారు. ఆ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్, నాయకులు పురం ఆంజనేయులు, జీడిపల్లి నారంరెడ్డి, పురం అనిల్, మల్లం సురేందర్, నిరుడి రాములు, సత్తయ్య , శెట్టి స్వామి,గొడుగు రాజు ,కూరాకుల శ్రీను కుమ్మరి కిష్టయ్య, మాసంపల్లి ఆంజనేయులు, జీడిపల్లి రాజు, శమంతుల సతయ్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మర్కుక్



సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని బీఆర్ఎస్ పాతూరు మాజీ గ్రామాధ్యక్షులు ఉప్పరి కృష్ణ ఆరోపించారు. మంగళవారం ఆయన పాతూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అనుకూలంగా బస్సులు కేటాయించక పోవడంతో రద్దీ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలని , బస్టాండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ రూ.4 వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక సమస్యలు తిష్ట వేశాయని వాటిని వెంటనే వ రిష్కరించాలనన్నారు. రైతులకు ఇచ్చినమాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ వేంటనే చేసి మాట నిలబెట్టు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. వానాకాలం, యాసంగి రెండు విడుతల రైతు భరోసాను ఏకకాలంలో రైతుల ఖాతాలలో జమచేయాలన్నారు.

కుల గణన సర్వేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేను విజయవంతం చేయాలని తహశీల్దార్ జి.సరిత కోరారు. మంగళవారం నంగునూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వేను నవంబర్ 6, 7వ తేదీల్లో కుటుంబాల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబాలకు కుటుంబ యజమాని పేరుతో స్టిక్కర్ అతికించి, 8వ తేదీ నుంచి సర్వే ప్రారంభిస్తారని తెలిపారు. నాన్ టీచింగ్ ఎన్యుమరేటర్లు ఉదయం నుంచి, టీచింగ్ ఎన్యుమరేటర్లు మధ్యాహ్నం నుంచి సర్వే చేస్తారని చెప్పారు. ఎన్యూమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు వారు అడిగిన వివరాలు తెలియపరిచి సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎంఎల్సీ ఓటు కొరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వారికి నేడే చివరి తేదీ ఉన్నందున జాగ్రత్త పడాలని సూచించారు. అంతకు ముందు నంగునూరు మండలం ఖాతా, ఘనపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఓ కె.సంతోష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు లింగం, జయసూర్య పాల్గొన్నారు.

నేనున్నానంటూ....!

- అక్రమ ఇసుక రవాణాకు ఇథనాల్ పరిశ్రమ ఉద్యోగి గౌతం అజ్యం
- మోయతుమ్మెద నుండి పదుల ట్రాక్టర్లతో ఇసుక తరలింపు
- ఇథనాల్ పరిశ్రమ పేరునా అక్రమ ఇసుక నిల్వలు
- ఇసుక రవాణకు అనుమతుల్లేవని తహసిల్దార్ వెల్లడి



నవతెలంగాణ-బెజ్జంకి

అన్ని అనుమతులున్నాయని..ఎమైనా నేనున్నానంటూ ఇథనాల్ పరిశ్రమ ఉద్యోగి గౌతం నమ్మబలుకడంతోనే ఇసుక రవాణ చేస్తున్నామని గాగీల్లపూర్ గ్రామానికి చెందిన ఇసుక రవాణదారుడు బండిపెల్లి రమేశ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి పదుల సంఖ్యల ట్రాక్టర్లతో రవాణదారులు అక్రమంగా ఇసుక రవాణ సాగించారు. ఇసుక రవాణపై వివరాలు సేకరించగా ఎలాంటి అనుమతుల్లేకుండా ఇథనాల్ పరిశ్రమ ఉద్యోగి గౌతం అధేశానుసారం యథేచ్చగా ఇసుక రవాణ చేస్తున్నామని రవాణదారులు తెలుపడం కొసమెరుపు. ఇసుక రవాణపై తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక రవాణకు ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని వెల్లడించారు.

పరిశ్రమ పేరునా అక్రమ ఇసుక నిల్వ..

ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ పనుల పేరున కోహేడ మండల పరిధిలోని శంకర్ నగర్ స్టేజ్ వద్ద అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం గమనార్హం. పరిశ్రమ పేరున ఇసుక అక్రమ రవాణకు ఇథనాల్ పరిశ్రమ ఉద్యోగి గౌతం అజ్యం పోయడం ప్రత్యేకతను సంతరించుకుంది.

నాడు బిల్లులు చెల్లించక

- నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటు
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

గత ప్రభుత్వంలో సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించక నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట శంకర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మంత్రి పదవులు చేపట్టిన హరీశ్ రావు నాడు సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వకుండా వందల మంది సర్పంచుల చావుకు కారకుడు కాదా? అని ప్రశ్నించారు. మాజీ సర్పంచులను రెచ్చగొట్టి నేడు వారితో కలిసి రోడ్డెక్కి ధర్నాలు చేయించడం చంపినోడే తద్దినం పెట్టిన చందగా ఉందన్నారు. మాజీ సర్పంచుల బాధ, ఆవేదన తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లతో బలవంతంగా పనులు చేయించి.. వారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసి సర్పంచ్ ల ఆత్మహత్యలకు కేసీఆర్, హరీశ్ రావులు కారణమయ్యారని ఆరోపించారు. ఆ ఇద్దరి నివాసాల ముందు మాజీ సర్పంచ్‌లు ధర్నాలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పూల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ కుతరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట



కుల గణన అంశంపై హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ పర్యటన కోసం గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది కాంగ్రెస్ నాయకులు వాహనాలలో హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై ప్రజలకు వివరించడానికి, వాటి వల్ల జరిగే లాభాలను తెలపడానికి రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా తమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ వెళుతున్నట్లు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ నిర్వహించామన్నారు. 51 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్‌తో నిర్దారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ జరిపి 51 మందికి రూ.33 వేల జరిమానా విధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి మెదక్ జిల్లా చదరంగం సెలక్షన్

నవతెలంగాణ-సిద్దిపేట

గజ్వేల్‌లోని పిఎస్ఆర్ గార్డెన్‌లో ఈ నెల 6వ తేదిన ఉదయం 10 గంటలకు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జిఎఫ్ చదరంగం సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ సౌందర్యలు తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో బాలుర, బాలికలకు ఎంపిక ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ బోనఫైడ్‌తో హాజరు కావాలని సూచించారు. సెలెక్షన్‌లో భోజన వసతి లేదని, క్రీడాకారులు ఎవరు భోజన వసతులను వారే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఎలియాస్ రావు 9989170936, నగేష్ 9908789877లను సంప్రదించాలని, ఒక్క పాఠశాల నుండి క్యాటగిరిలో ఇద్దరికే మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు.

పూజల హరి కృష్ణ ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-సిద్దిపేట: హైదరాబాద్‌లో బోయిన పల్లిలో జరిగే కుల జన గణ సమగ్ర కుటుంబ సర్వే విధి విధానలపై సమీక్ష సమావేశానికి రానున్న రాహుల్ గాంధీని కలిసి ఆ సమీక్ష సమావేశం పాల్గొని చర్చించేందుకు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశం పెట్టిన కుల జన గణ కుటుంబ అవగాహన సర్వే చాలా అవసరమని, ఈ సర్వే వల్ల బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, పూజల గోపి కృష్ణ, మంద పాండు, షాబుద్దీన్, మిద్దె రవి, మెరుగు రాజు, చంది శ్రీనివాస్, రషద్, అర్షద్, మున్నా, వనజ, సంతోషి పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు

- దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్



నవతెలంగాణ-రాయపోల్

దౌల్తాబాద్ మండల పరిధిలో గ్రామాలలో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి వాహనదారుల మరణానికి కారణం కావద్దని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యం కుప్పలను ఢీకొని ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు తరచూ చూస్తున్నామన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోడ్లపై ఎవరూ ధాన్యం ఆరబోయకూడదన్నారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదాల బారినపడుతున్నారు.ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా ఆరబోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్చరీ రాష్ట్ర అధ్యక్షులు రాజుకు సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ న్యాయ వాది తలకొక్కుల రాజును ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ సన్మానించారు. .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణానికి చెందిన ప్రముఖ తలకొక్కుల రాజు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంతో నగరాలకే ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైన ఆర్చరీ క్రీడలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హ్యాండ్ బాల్ క్రీడా సెలక్షన్

నవతెలంగాణ-మద్దూరు

నేడు మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాల బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ క్రీడ సెలక్షన్ ట్రయల్స్ ఉన్నట్లు పిడి దామెర ప్రేమ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి మెదక్, సంగారెడ్డి,సిద్దిపేట, జిల్లా హ్యాండ్ బాల్ క్రీడా జట్టును ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరు కావాలని ఆయన కోరారు. వివరాల కోసం సెల్ నెంబర్ 90009 97100 ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

చెకుముకు టాలెంట్ టెస్ట్ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను స్థానిక అక్బర్ పేట భూంపల్లి మండల ఎంఈఓ దోమకొండ అంజయ్య ఆవిష్కరించారు. చెకుముకి మండల కన్వీనర్ శ్రీమతి సుకన్య జడ్.పి.హెచ్.ఎస్ పోతిరెడ్డి పేట జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు ఎండి సాదత్ అలీలు మాట్లాడుతూ మండల, జిల్లా , రాష్ట్ర స్థాయిలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8, 9,10 తరగతుల నుంచి ఒక్కొక్కరు చొప్పున విద్యార్థులు పాల్గొంటారన్నారు. కావున పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొనేటట్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ప్రవీణ్, రాజు, భాగ్య, నవీన్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాలలో ముందుండాలి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గంలో సిదిపేట జిల్లా నుంచి ఎడుగురికి స్థానం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులుగా బూర మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఆడేపు బాలచంద్రం, జాయింట్ సెక్రటరీగా జోగు బిక్షపతి, కార్యదర్శులుగా గాజుల తిరుపతి, ముదిగొండ శ్రీనివాస్, స్వర్గం రాజేశం, మల్లికార్జున్‌లను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ప్రకటించారు. వారు రాష్ట్ర కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్యవర్గంలోకి మాకు చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ కి, సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర మల్లేశంకి వారు ధన్యవాదాలు తెలిపారు.

పిఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-చేర్యాల

పిఏసీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దానంపల్లి, దొమ్మాట, గురిజకుంట, కడవేరుగు గ్రామాలలో మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను పిఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్ము రవి,డైరెక్టర్లు బత్తిని నరసింహులు, బొడిగం జ్యోతి మహిపాల్ రెడ్డి, ఉడుముల బాల్ రెడ్డి, కొమ్ముల బాల నరసయ్య, తాళ్లపల్లి నర్సయ్య, కడవేరు ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

దొంగను పట్టుకున్న సీఐకి అభినందనలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక కమాన్ దగ్గర గత నెలలో బంగారం దుకాణంలో జరిగిన బంగారం చోరి కేసులో అంతర్ రాష్ట్ర దొంగను కేవలం 48 గంటల లోపు పట్టి రిమాండ్‌కు తరలించిన సిద్దిపేట్ టూ టౌన్ సి.ఐ ఉపేందర్‌ని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట, సాయి రామ్ క్రికెట్ అసోసియేషన్ తరుపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీసిఎ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి, నరేందర్ రెడ్డి, సభ్యులు మహేశ్, నవీన్, విజయి, సుమన్‌లు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన పత్రాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వాహణకు కుటుంబ సభ్యుల వివరాలను సకాలంలో అందించాలని తహశీల్దార్ హరికృష్ణ తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటి కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ధరణి పాసుపుస్తకం (ఒరిజినల్ కానీ జిరాక్స్ కాని) అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కుటుంబం వివరాలన్నీ వివరించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

యాసంగి పంటలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు యాసంగి పంటలపై వీడియో కాన్ఫరెన్స్‌తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ యాసంగి పంటలైనటువంటి వేరుశనగ, మొక్కజొన్న పంటల సాగుపై తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే పంటలలో వచ్చే వివిధ పురుగులు, తెగుళ్ళపై యాజమాన్య పద్ధతుల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఈవోలు శ్రీధర్‌రెడ్డి, శివ, రాకేష్, మహిపాల్‌రెడ్డి, రఘు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాగదేవత చిత్రాన్ని రూపొందించిన రాజు



నవతెలంగాణ-గజ్వేల్

కార్తీకమాసంలోని నాగులచవితిని పురస్కరించుకొని ఆవాలను ఉపయోగించి నాగదేవత చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి మంగళవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్రాన్ని ఆవిష్కరించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ దీపారాధనకు శ్రేష్టమైన మాసం కార్తీక మాసమన్నారు. అందులో నాగులచవితి రావడం, మహిళందరు కూడ పుట్టకు పాలు పోసి మొక్కులను చెల్లించుకుంటారన్నారు. అందరూ కూడ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు.

ప్రజా పోరాటాల్లో ముందుండేది సీపీఐఎం

- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-మద్దూరు

ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజా పోరాటాల్లో ముందుండేది సీపీఐఎం అని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. మండలంలోని వల్లంపట్ల, గ్రామంలో సీపీఐఎం నిర్వహించిన శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోగుల ఎంకన్న అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ సీపీఐఎం అనునిత్యం పేద ప్రజలు, కార్మికులు, రైతులు, కూలీల కోసం అనేక సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. అనునిత్యం బడుగు బలహీన వర్గాల కోసం సిపిఎం వెన్నంటి నిలబడుతుందన్నారు. జిల్లాలో రైతులు, కార్మికులు, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వాటి పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో సీపీఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో సీపీఐఎం మండల కార్యదర్శి ఆలేటియాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, నాయకులు వేల్పుల విజయ్ గుళ్ళ భీమయ్య, వడగం సత్యనారాయణ, అన్న కిష్టయ్య గొల్ల కొమురెల్లి నారదాసు కనకరాజు, మల్లయ్య, పరమేశ్వర్, కనకరాజు, పరమేశ్వర్, రవి, కుమార స్వామి మాచర్ల రవి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం అనే పదానికి నిలువెత్తు నిదర్శనం

- దివి నుంచి...భువికి ఎగిరిన తార
- మారుమూల గ్రామ నివాసి...నింగిలో రారాజు
- పైలెట్ కావడం ఆనందం.
- దాచారం వేముల యశస్వినీ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పట్టుదలతో పని చేస్తే... ఎంతటి వారైనా ఉన్నత శిఖరాలు అవరోధిస్తారు... చేసే పనిలో క్రమశిక్షణ, శ్రద్ధ, శ్రమపై నిమగ్నమైతే సాధించలేనిది ఏది లేదు... ఇందుకు నిదర్శనం గజ్వేల్ మండలం దాచారం గ్రామ వేముల యశస్విని. గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన వేముల మురళి-వసుంధర దంపతులది మధ్యతరగతి కుటుంబం. వీరికి ఇద్దరు సంతానం. ఒక కుమారుడు వినయ్ దత్త, ఒక కూతురు యశస్విని ఉన్నారు. మురళి మెదక్ జిల్లా రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతని భార్య వసుంధర కామారెడ్డి మండలంలోని ఓ గ్రామం లో ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తుంది. అమెరికాలో ఎం.ఎస్ చదువుతున్నాడు. యశస్విని ఇంజనీరింగ్ పూర్తిచేసుకుని ఎయిర్ ఇండియా ఎన్ఎఫ్‌టిఐలో చేరారు. మహారాష్ట్రలోని గొండియాలో పైలట్‌గా శిక్షణ పూర్తి చేస్తుంది. అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఇండిగో ఎయిర్లైన్లో పైలట్‌గా ఎంపికైయింది. ఎయిర్ ఇండియాలో పైలట్‌గా ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉందని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రమకు తగ్గ ఫలితం దక్కింది

మురళి-వసుందర, యశస్విని తల్లిదండ్రులు

మా పిల్లలు ఇద్దరు నిత్యజీవితంలో ఎంతో ఉషారుగా, ఉల్లాసంగా ఉంటారు. మా పాప యశస్విని (నేహ) చిన్నతనం నుండే ఎంతో చురుగ్గా ఉండేది. బుడిబుడి నడకల ఉజ్జయినుండి నింగికెగిసే పైలెట్ వరకు అన్ని పనుల్లో చాకచక్యంగా ఉండేది. చదువులో క్రమశిక్షణలో, ఆటల్లో, తనదైన శైలిని ముద్రించేది. ఫలానా వారి సంతానం అంటే పదిమంది ఆదర్శంగా తీసుకునే విధంగా పెంచాం. మాకు మా పాప ఉద్యోగం సాధించడం ఎంతో గర్వంగా ఉంది. వారి నడవడికను మేము బంగారు భవిష్యత్తును ఇచ్చి తీర్చిదిద్దాం. భార్యాభర్తల ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పిల్లలను ఉన్నత స్థాయిలో ఉంచాలని శ్రమించాం. మా శ్రమకు ఫలితంగా పాప పైలట్‌గా సెలెక్ట్ అవ్వడం ఎంతో సంతోషకరం.

ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) పోరాటం

- 7న దుబ్బాకలో 4వ మహాసభలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతూ.. ప్రజల్ని చైతన్యం చేసే పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్ అన్నారు. కార్మికుల, రైతులు, వృత్తిదారులు, ప్రజా సమస్యలను పలు రూపాల్లో అధికారులు ప్రభుత్వం యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం చేసే వరకు సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మండల సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న దుబ్బాక పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) దుబ్బాక మండల 4వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడిచిన మూడేళ్ల కాలంలో పార్టీ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని.. భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాల ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుందని వివరించారు. దుబ్బాక మున్సిపల్, మండల ప్రజలు ఈ నెల 7న జరగబోవు మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సింగిరెడ్డి నవీన,ఎండి సాదిక్, కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, ఎండి సాజిత్, జీ.లక్ష్మీ నర్సయ్య పలువురున్నారు.

రోడ్లపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

- రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు
- రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి



నవతెలంగాణ-రాయపోల్: రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యం కుప్పలకు ఢీకొని ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు తరచూ చూస్తున్నామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రోడ్లపై ఎవరూ ధాన్యం ఆరిబోయకూడదని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లమీద దాన్యం ఆరబోయడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయరాదన్నారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదాల బారినపడుతు న్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆరబోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు.నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు.రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని ద్విచక్ర వాహనదారులు తగిలి మృతి చెందుతున్నారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా ఆరబోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన నాగపురి విద్యార్థిని



నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విజయం సాధించి నాగపూరి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మౌనిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికల అండర్ 17 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెం పోటీలలో చేర్యాల మండలం నాగపురి గ్రామం జెడ్పీ హెచ్ ఎస్‌లో 9 వ తరగతి విద్యార్థిని కె.మౌనిక పాల్గొని రెండవ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌనిక, పీ డీ శ్రీధర్‌ను ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాలలో రాణించాలన్నారు. దానికి ఉపాధ్యాయుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, పద్మ, నిరుపమా, అందె విజయ్ కుమార్, మనోజ్ కుమార్,ప్రకాష్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కులగణన విప్లవాత్మక మైనది

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో పొందుపరిచిన విధంగా ఒబిసి కుల గణనను చేపట్టడం విప్లవాత్మకమైనదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. కులగణనపై కాంగ్రెస్ పార్టి అగ్రనేతలు రాహుల్ గాంధి, మల్లి కార్జున ఖర్గెలు మేధావులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాలతో జరిపిన సంప్రదింపు చర్చలలో పాల్గొన్నట్లు డిబిఎఫ్ నేత శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కులగణనను చేస్తామని హామీనిచ్చి జాతీయ అంశంగా, ఎన్నికల ఎజెండాగా మార్చి భారత రాజ్యాంగం ప్రకటించిన సామాజిక న్యాయానికి బాటలు వేశారన్నారు. కాంగ్రెస్‌కు దళిత బహుజన ఫ్రంట్ తరపున అభినందనలు తెలిపారు. ఎన్నికల హామిలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటక, తెలంగాణలో విప్లవాత్మకమైన చర్యలకు అడుగులు వేసిందన్నారు. ఎస్సీ ల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామనే హామిని నేర వేర్చాలని విజ్ఞప్తి చేశారు. దళితుల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి వుండాలని కోఉనిరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాషి సంజీవ్, బిసి సంఘాల నాయకులు రాచకొండ వెంకన్న, న్యాయవాది పొన్నం దెవరాజ్ గౌడ్, సామాజిక కార్యకర్త లు జాన్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ పార్టీ సీపీఐఎం

- సిద్దిపేట జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, కార్మిక వర్గానికి అండగా నిలవాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో రాణి బ్రేక్ లైనింగ్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ప్రజాసంఘాల భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎటువంటి చర్చ లేకుండానే కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. దానికి సీపీఐ(ఎం) పార్టీ నాయకులు పార్లమెంట్లో నిలదీసి ప్రశ్నించారన్నారు. కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి అండగా నిలబడేది ఎర్రజెండా సీపీఐ(ఎం) అని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, ఈఎస్ఐ పీఎఫ్ చట్టబద్ధ సౌకర్యాలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేశారన్నారు. పిఎఫ్ షేర్ మార్కెట్లో పెట్టడం కోసం రూల్స్ మార్చినప్పుడు ప్రభుత్వ రంగ పరిశ్రమలు బ్యాంకులో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే చర్యలు తీసుకున్నప్పుడు సీపీఐ (ఎం) ఎంపీలు పార్లమెంట్లో చర్చకు పెట్టి ప్రభుత్వం చేసే తప్పుడు విధానాలను ఎండగట్టారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే గెలిచినప్పుడు చట్టసభల్లో కార్మికుల గొంతును వినిపించడం జరిగిందన్నారు. కార్మికులకు అండగా ఉంటూ సమస్యల పోరాటాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం అవుతున్న సీపీఐ(ఎం)ను ఆదరించాలన్నారు. మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, నర్సింలు, మల్లయ్య, రాజగోపాల్, వెంకటేశు, శివయ్య, ఎల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్‌లు బిగించవద్దు-మంచి నీటిని వృధా చేయవద్దు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

మోటార్‌లు బిగించవద్దు మంచి నీటిని వృధా చేయవద్దని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణ ప్రజలకు సూచించారు. మంగళవారం 33 వ వార్డులో కౌన్సిలర్ మోయిజ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. మురికి కాలువలో సిల్ట్, చెత్త తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. పాత మార్కెట్ వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే చెత్త, చీదు,పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. శ్రీరామ హాస్పిటల్ వారు జనరేటర్‌ని రోడ్డుపై ఏర్పాటు చేయడం గమనించి వెంటనే జనరేటర్‌ను తొలగించాలని, హాస్పిటల్ వ్యర్థాలను బయటపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దుర్గామాత మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనం ఉండడం గమనించి అట్టి వాహనం వెంటనే తొలగించాలని, లేనిచో అక్కడ వాహనం వెనకాల చెత్త కుప్ప ఏర్పడుతుందని, వెంటనే వాహనాన్ని తొలగింప చేశారు. నల్లాలకు మోటర్ బిగించడంతో నీరు వృథాగా రోడ్డు మీదకు వెళ్ళడం గమనించి మోటార్‌ని సీజ్ చేశారు. 18వ వార్డులో హనుమాన్ నగర్‌లో యుజిడి సంబంధించిన సమస్య ఉందన్న ఫిర్యాదుమేరకు కమిషనర్ సంబంధిత అధికారులతో పర్యటించి వెంటనే సమస్య పరిష్కరించాలని పృథ్విని ఆదేశించారు. నరసింహ స్వామి మటన్, చికెన్ సెంటర్ వారు అనుమతులు లేకుండానే యు జీడి కనెక్షన్ కలుపుకోవడం, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తుండడం వలన వారికి రూ.5000 జరిమానాను విధించారు. శ్రీరామ హాస్పిటల్ (డయగ్నోస్టిక్) వారు హాస్పిటల్ సంబంధిత వ్యర్థాలను బయట వేయటం గమనించి వారికి సైతం రూ.5000ల జరిమానా విధించారు. హయత్ హెూటల్ నిర్వహణ సరిగా లేకపోవటం అపరిశుభ్రంగా ఉండటం వలన రూ.30,000ల జరిమానా, అక్షయ హెూటల్ రూ.15000ల జరిమానా విధించారు. నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ మార్ట్ వారు అనుమతులు లేకుండా యుజీడి కనెక్షన్ తీసుకోవటం వలన వారికి లక్ష రూపాయల జరిమానా విధించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ వనితను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోయిజ్, అడ్డగట్ల అంజి, అధికారులు దేవరాజు, పృథ్వి, వనిత తదితరులు పాల్గొన్నారు.

సర్వేనెంబర్ 258 డిటిపిసి లేఔట్ అనుమతులు రద్దు చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

రసులబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 258లో ఏర్పాటు చేసిన డిటిపిసి లేఔట్ అనుమతులు రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ బృందంతో కలిసి లేఔట్‌ను పరిశీలిం చారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ గుగ్గిలకుంట మత్తడి నీళ్ళు పారే కాల్వను పూడ్చి ప్లాట్లుగా మార్చరని తెలిపారు. ఈ ప్లాట్‌ల విషయంలో గతంలో, ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖ ల అదికారులకు సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేయడంతో పలు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఈ భూమి ఇళ్ళ నిర్మాణాలకు పనికిరాదని, ఈ భూముల్లో పురాతన కాలం నాటి పెద్ద పెద్ద వ్యవసాయ బావులు ఉన్నాయని వాటిని పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి అధికారులను మభ్యపెట్టి లేఔట్‌కు అనుమతులు పొందారని తెలిపారు. గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన భూమిని ఇవ్వలేదని తెలిపారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వెంచర్ అనుమతుల మంజూరీలో పలువురు అధికారు లు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వెంటనే అధికారు లు స్పందించకుంటే గ్రామస్తులను ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని లేవనెత్తుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, మండల నాయకులు తేలు ఇస్తారీ, బాలకిషన్, కానుగుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ ఏర్పాటుపై హర్షం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చిత్రపటానికి మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న బీసీ సంఘాల నాయకుల పోరాటాల ఫలితమే డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు అని అన్నారు. బిసి కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని చేసిన పోరాటం ఫలించిందన్నారు. గతంలో 2015వ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కుటుంబ సర్వే వివరాలు బహిర్గతం చేయలేదని, ఇప్పుడు చేస్తున్న సర్వే అయిన సమగ్రంగా చేసి, అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలన్నారు. విద్యార్థులకు డైట్, మెస్ చార్జీలు పెంచడం తమ పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు, మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, మండల కార్యదర్శి పోలోజు రాజేందర్, పట్టణ అధ్యక్షులు కన్నోజు చొక్కా చారి, నాయకులు కూరగాయల సమ్మయ్య, ఎగ్గోజు సుదర్శన్ చారి, దేశిని,రాజయ్య, మునిగంటి శంకర్, బండారు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

తీగలకుంటపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మాధవరెడ్డి



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు తడకల రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా మంగళవారం వట్టిపెల్లి మాధవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షునిగా ఇట్టిరెడ్డి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొట్టం తిరుపతిరెడ్డి, కోశాధికారిగా మెట్టు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా వట్టిపెల్లి రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మెత్కుల లింగారెడ్డి, భట్టు రవీందర్‌రెడ్డి, మూల రాజిరెడ్డి, ఇట్టిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఇట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, దాశెట్టి ఆశిరెడ్డి, కరెడ్ల బాపురెడ్డి, చిలుపూరి రాంరెడ్డి, ఇట్టిరెడ్డి బాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన మాధవరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంఘం పటిష్టతకు పాటుపడతానని తెలిపారు.

సీసీఐతోనే పత్తి దిగుబడికి మద్ధతు ధర

- ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ



నవతెలంగాణ-బెజ్జంకి

రైతులు తమ పత్తి దిగుబడిని సీసీఐ కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులోని మణికంఠ కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ యందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ ప్రారంభించారు. సుమారు 8 నుండి 12 శాతం తేమ మించకుండా నాణ్యమైన పత్తి దిగుబడి సీసీఐ కేంద్రానికి తీసుకురావాలని పులి క్రిష్ణ రైతులకు సూచించారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్లు నర్సయ్య, మౌనిక, స్థానిక రైతులు ఎర్రల రాజు, గాజె శ్రీనివాస్, సత్యం, శంకర్, సంతోష్ హజరయ్యారు.